



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com






సంపుటి : 17 సంచిక : 169 | 27-07-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




# వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

- కార్గిల్ అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు
- కార్గిల్ యుద్ధం జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు
- కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ట్వీట్
- యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమన్న రాజ్‌నాథ్


వివరాలు 2లో


# ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ



ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు.

ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు.


వార్త 2లో


# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసిన రాజేంద్ర నగర్ పోలీసులు

## రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

హుజురాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై రాజేంద్ర నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇక, నిన్న సీఎంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో కౌశిక్ రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ కార్యకర్తలు చెబుతున్నారు. కాగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు మోహరించారు.



# టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అమెరికా..

- ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్
- ఇటీవల టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా
- అగ్రరాజ్యం నిర్ణయంపై తాజాగా స్పందించిన పాకిస్థాన్
- టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్
- ఈ మేరకు ఆ దేశ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి



పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను ఇటీవల అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అగ్రరాజ్యం నిర్ణయంపై తాజాగా పాకిస్థాన్ స్పందించింది.



వార్త 2లో


# రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు: హరీష్ రావు

హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి– బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు.

రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నా రని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపి స్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.







వార్త 2లో


# తప్పు చేశా.. సరి చేసుకుంటా

కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకపోవడం తప్పే దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకు విశ్రమించను

ఇది నా శపథం దేశంలో ఓబిసిల చరిత్ర రాయక పోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర



# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం


వార్త 2లో


ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

నీటి మట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద వరద నీటిలో మునిగిన మెట్లు

# వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది..

### కార్గిల్ అమరవీరులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులు

### కార్గిల్ యుద్ధం జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు

### కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ట్వీట్

### యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమన్న రాజ్‌నాథ్

అక్షరకలం ప్రతినిధి

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు.దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన పరిస్థితుల్లో అసాధారణ ధైర్యసాహసాలు, ధృఢ సంకల్పంతో పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నానని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం, మన సాయుధ దళాల అచంచల సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు. దేశం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అమెరికా..

### ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్

### ఇటీవల టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

### అగ్రరాజ్యం నిర్ణయంపై తాజాగా స్పందించిన పాకిస్థాన్

### టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్

### ఈ మేరకు ఆ దేశ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి

అక్షరకలం ప్రతినిధి

పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను ఇటీవల అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అగ్రరాజ్యం నిర్ణయంపై తాజాగా పాకిస్థాన్ స్పందించింది. టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో నిన్న ఇషాక్ దార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాక్ మంత్రి మాట్లాడుతూ.. 'టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే సార్వభౌమాధికారం అమెరికాకు ఉంది. యూఎస్ నిర్ణయంతో మాకు ఎలాంటి సమస్య లేదు. వారి ప్రమేయం ఉందని ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు. మేము స్వాగతిస్తాము' అని వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇషాక్ దార్ తెలిపారు. అయితే, టీఆర్ఎఫ్‌కు లష్కరే తోయిబాకు ముడిపెట్టడం మాత్రం తప్పని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థను తాము కొన్నేళ్ల క్రితమే కూల్చేశామన్నారు.కాగా, ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మొదట ఈ మారణ హోమానికి తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ ప్రకటించుకుంది. కానీ, ఆ తర్వాత మాట మార్చేసింది. ఇక, ఈ దాడి తర్వాత టీఆర్ఎఫ్‌ను అమెరికా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. అటు, 2023 జనవరిలో చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం కింద భారత్ కూడా టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

### ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

### నీటి మట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద వరద నీటిలో మునిగిన మెట్లు

### వరద ప్రవాహంతో నీటిమట్టం ఇంకా పెరుగుతుందంటున్న అధికారులు

అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రా చలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.



# ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్:

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు.ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమస్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీనా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# తప్పు చేశా.. సరి చేసుకుంటా

### కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకపోవడం

### తప్పే దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకు విశ్రమించను

### ఇది నా శపథం దేశంలో ఓబిసిల చరిత్ర రాయక పోవడం

### వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర

### తెలంగాణ కులగణన

### దేశ రాజకీయ

### క్షేత్రంలో భూకంపం వంటిది

### తెలంగాణ సర్వే ఆధారంగా

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేస్తాం ప్రైవేట్ సంస్థల్లోనూ

### రిజర్వేషన్లు కల్పించాలి ఢిల్లీలో జరిగిన భాగిదారి న్యాయ

### సమ్మేళన్ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధి :

కేంద్రంలో కాం గ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకుండా తప్పు చేశానని, ఇప్పుడు సవరించుకుంటానని ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శు క్రవారం ఏఐసిసి ఒబిసి మోర్చా నిర్వహించిన 'భాగిదారి న్యాయ సమ్మేళన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రా హుల్ గాంధీ ప్రసంగిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒబిసిల సమస్యలను లోతుగా అధ్యయనం చేయలేకపోయానని ఆవేదన చెందారు. ఒబిసిల హక్కులను సంపూర్ణంగా ర క్షించలేకపోయామని ఆయన తెలిపారు. ఒబిసిల చరిత్ర, సమస్యలను తాను కొద్దిగా ముందుగానే తెలుసుకుని ఉంటే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడినని అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదని, ముమ్మాటికీ తన తప్పేనని అన్నారుకాబట్టి ఇప్పుడు ఆ తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకుని రావాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణనతో పాటు కులగణన చేసినప్పుడే ఎక్స్‌రే, స్కానింగ్ నివేదిక వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శమని ఆయన చెబుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణలో ఉందని అన్నారు. తెలంగాణలో ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టిల డేటా ఉందని, సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమని ఆయన వివరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదన్నారు. అది తన శపథం అని ఆయన చెప్పారు.అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థ్యం అందరికీ రావాలని, కొందరికి తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే సమస్య అని ఆయన తెలిపారు. దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని అన్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడ ఉంది? ఎవరు రాశారు? అని ఆయన ప్రశ్నించారు. ఒబిసిల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఒబిసి చరిత్రను ఆర్ఎస్ఎస్, బిజెపి అణచి వేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఒబిసిలు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఇండియాలో ఒబిసిలకు ప్రాధాన్యత లేదన్నారు. అదాని ఒబిసినా, మీడియా రంగంలో ఒబిసిలకు స్థానం ఎక్కడ ఉంది? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు చాలా మెరుగు అవుతాయని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు ఇంగ్లీషును వ్యతిరేకించడం అవివేకమవుతుందని ఆయన విమర్శించారు. ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లీషు కూడా ముఖ్యమేనని ఆయన తెలిపారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.దళిత, గిరిజనులను అంటరానివారిగా చూస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరుగుతున్నదని ఆయన విమర్శించారు. దేశంలోని ఏ సంస్థలోనూ బడుగు, బలహీనవర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు. దళితులు, గిరిజనును అభివృద్ధి చెంద వద్దని చూస్తున్నారని, వారి నిధులను కేంద్రం మళ్లిస్తున్నదని ఆయన దుయ్యబట్టారు. దళిత, గిరిజనుల సంపదను ఆదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగాయని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నఫళంగా జనగణనను నిలిపి వేసిందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తాల్కోటోరా ఆడిటోరియంలో జరిగిన ఈ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం భట్టి, రాష్ట్రానికి చెంది మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం


### భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం

### దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం

### సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

న్యూఢిల్లీ,

పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళు లర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.



# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

## నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

**న్యూఢిల్లీ,**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు– త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు–దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు– ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

**న్యూఢిల్లీ,**

):ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు– ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ–నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# జూదంతో సర్వ నాశనం! ( ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,**

చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప– ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

**హైదరాబాద్,**

సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు– రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# డిజిపి ముందు పలువురు మావోల లొంగుబాటు

**విజయవాడ,**

పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు– డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !





చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ద వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

## కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో పోస్ట్

**అమరావతి,**

:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు– కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ÷ు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

## తండ్రీ కూతుళ్ల దుర్మరణం

**రంగారెడ్డి,**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బీహార్‌లో మరో దారుణ ఘటన

**పాట్నా,**

అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ–3 పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

# మైనర్ బాలిక హత్య కేసు

## ముమ్మరంగా దర్యాప్తు :డిఐజి కోయ ప్రవీణ్

**కడప,**

:మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు. పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా స్ట్రిక్ట్‌గ్గా చెప్పామని పేర్కొన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్‌లో తనిఖీలు ప్రతిరోజు ఉంటాయని తెలిపారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. కుటు–ంబ సభ్యుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ సాగుతుందన్నారు. మైనర్ బాలిక కేస్ దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని తెలిపారు.

# డిఎ శివకుమార్, సిద్దరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

## ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**న్యూఢిల్లీ,**

'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ– సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు– పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు– శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు. ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు– సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ–వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు– తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు– పార్టీ వర్గాలు పేర్కొంటు–న్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బనకచర్లపై కేంద్రం రచ్చ.. రాష్ట్రం చర్చ!

**కేంద్ర ప్రభుత్వం జూలై 16న ఢిల్లీలో ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమావేశానికి తమ ఎజెండా అంశాలను సూచించాలని ఆయా రాష్ట్రాలను కోరింది. సహజంగానే ఆంధ్రప్రదేశ్ పోలవరం-బనకచర్ల (పీబీ)లింకు ప్రాజెక్టును తమ ఏకైక ఎజెండాగా కేంద్రానికి సూచించింది. అయితే, ఈ సమావేశం ఏర్పాటయ్యే నాటికే నాలుగు కేంద్ర ప్రభుత్వ సంస్థలు.. పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఈఏసీ), కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ), పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) చాలా స్పష్టమైన వ్యాఖ్యలతో, అభ్యంతరాలతో కేంద్రానికి ఏపీ సర్కారు పంపించిన పోలవరం-బనకచర్ల పథకం ప్రాథమిక నివేదికను తిరస్కరించాయి.ఈ సంస్థలు లేవనెత్తిన అభ్యంతరాలపై ఇప్పటికే పత్రికల్లో విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రుల సమావేశానికి ఎజెండా విషయమై జూలై 14న మన రాష్ట్రం రెండు లేఖలు రాసింది. ఒకటి, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ సెక్రెటరీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసిన లేఖ. అందులో పైన పేర్కొన్న నాలుగు కేంద్ర సంస్థల వ్యాఖ్యలను, అభ్యంతరాలను ఉటంకించారు. ఆ సంస్థల వ్యాఖ్యల నేపథ్యంలో ఇప్పుడు సదరు ప్రాజెక్టుపై చర్చించడం అకాల (%ౄతీవఎ్ఞబతీవ%) చర్యగా భావిస్తున్నామని, కాబట్టి చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చే దాకా, అంతర్రాష్ట్ర ఒప్పందాలపై చర్చలు ఒక కొలిక్కి వచ్చేదాకా పీబీ లింకు ప్రాజెక్టును ఎజెండా నుంచి తొలగించాలని కేంద్ర జలవనరుల శాఖ సెక్రటరీని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కోరారు. ఈ లేఖను తెలంగాణ ప్రజలు స్వాగతించారు.ఇక రెండవ లేఖ. అదే రోజు కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాసినది. ఈ లేఖలో తెలంగాణ తరపున చేర్చవలసిన ఎజెండా అంశాలను పొందుపరిచారు.**

వీటిలో పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు అనుమతులు, శ్రీశైలం జలాశయం నుంచి ఏపీ అక్రమంగా తరలిస్తున్న కృష్ణా నీటి సంబంధిత వివాదాలు, కృష్ణా ట్రిబ్యునల్–2లో సెక్షన్ 3 కింద జరుగుతున్న వాదనలు, కృష్ణా బోర్డు, తుంగభద్రా బోర్డు సమస్యలు, ఏపీ అక్రమంగా, అనుమతులు లేకుండా ఏకపక్షంగా చేస్తున్న ప్రాజెక్టుల విస్తరణ సంబంధిత వివాదాలు, జల విద్యుత్తు ఉత్పత్తిలో సమస్యలు, తెలంగాణ ప్రాజెక్టులకు ప్రధాన్ మంత్రి కిసాన్ సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) కింద ఆర్థిక సహాయం, గోదావరి (ఇచ్ఛంపల్లి)–కావేరి లింకు ప్రాజెక్టు.. ఇట్లా బోలెడు పెండింగ్ అంశాలను ప్రతిపాదించారు. అయితే మంత్రి తన లేఖలో ఎక్కడా పీబీ లింకు ప్రాజెక్టుపై ఏ రకమైన అభిప్రాయాలను వెల్లడించలేదు. కనీసం ఆ ప్రాజెక్టును ఎజెండా నుంచి తొలగించాలని కూడా కోరలేదు. కేంద్రం మాత్రం ఏపీ ప్రతిపాదించిన పీబీ లింకు ప్రాజెక్టును మొదటి అంశంగా, తెలంగాణ రాష్ట్రం ప్రతిపాదించిన అంశాలను రెండవ ప్రాధాన్య అంశాలుగా చేర్చి ఎజెండా ను రూపొందించి రెండు రాష్ట్రాలకు పంపించింది. విచిత్రం ఏమంటే.. కేంద్రం ఈ సమావేశాన్ని ముఖ్యమంత్రుల సమావేశమని అన్న ది కానీ, అపెక్స్ కౌన్సిల్ సమావేశమని చెప్పలేదు. తెలంగాణ ప్రభుత్వం కూడా అపెక్స్ కౌన్సిల్ సమావేశంగా మార్చాలని అడగలేదు.ఈ నేపథ్యంలో జూలై 16న ఢిల్లీ శ్రమ్‌శక్తి భవన్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సాగునీటి శాఖ మంత్రులు, అధికారులు, ఇంజినీర్లు ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశం మినిట్స్ ఇంకా విడుదల కాలేదు. కాబట్టి, అక్కడ ఏం చర్చలు జరిగాయో తెలుసుకోవడానికి ఏపీ తరపున మీడియాతో మాట్లాడిన ఆ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు, తెలంగాణ తరపున మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలే ఆధారం.వాటి ఆధారంగానే కొన్ని పత్రికలు మరుసటి రోజు ఆంధ్ర ఎడిషన్లలో ఒక తీరుగా, తెలంగాణ ఎడిషన్లలో మరొక తీరుగా వార్తలు రాశాయి. నిమ్మల మాటల ప్రకారం.. పీబీ లింకు సహా రెండు రాష్ట్రాల ప్రాజెక్టులకు సంబంధించి అన్ని అంశాలను చర్చించడానికి ఇరు రాష్ట్రాల అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీ నియమించడానికి అంగీకారం కుదిరింది. ఈ కమిటీ చర్చించి ఒక అంగీకారానికి వచ్చిన తర్వాత తిరిగి ముఖ్యమంత్రుల సమావేశంలో తుది నిర్ణయం జరుగుతుంది. ఇకపోతే రేవంత్‌రెడ్డి మాటల ప్రకారం.. ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ అంశాలపై చర్చించడానికి కమిటీ ఏర్పాటు చేయాలని ఒక అంగీకారం కుదిరింది. పీబీ లింకు ప్రాజెక్టును కడతామని వారు అనలేదు కాబట్టి, వీరికి వ్యతిరేకించే అవసరమే రాలేదు. తాము ఏర్పాటు చేసిన కమిటీ కాబట్టి, ఆ కమిటీ చేసిన సిఫారసులను అంగీకరిస్తామని కూడా స్పష్టం చేశారు. పీబీ లింకుపై చర్చ జరిగిందని నిమ్మల, జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పారు. మొత్తం మీద కమిటీ వేయడానికి కుదిరిందని మాత్రం ఇద్దరూ ధ్రువీకరించారు. జూలై 16న జరిగిన సమావేశం అనంతరం తెలంగాణలో చర్చ వేడెక్కింది. ఆ చర్చలు ఎట్లున్నా.. సీఎస్ రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం విలువ ఇస్తున్నట్టా, లేనట్టా? అవి రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలా, కావా? అన్నది ప్రధాన చర్చనీయాంశమని నా అభిప్రాయం. ఆయన రాసిన లేఖలోని పేజీ 6లో ఇట్లా ఉంది.

# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన



గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ–ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్



టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి





జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5–3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. %ఖీ×ణజు% మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.



# హల్క్ హొగన్ మరణం

## గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన




గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్–లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా “ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు” అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన “హల్క్ హొగన్” అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన “హల్కమేనియా” అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు. రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆండ్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన “హాలీవుడ్ హల్క్ హొగన్” పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బియోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన “రాకీ %×××%” సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. “నో హోల్డ్స్ బార్డ్”, “సబర్బన్ కమాండో”, “మిస్టర్ నానీ” వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. “హొగన్ నోస్ బెస్ట్” అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## పేసర్ యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాళ్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. క్రికెట్?లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని రాజస్థాన్?కు చెందిన ఓ యువతి ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్?లోని సంగనేర్ పోలీస్ స్టేషన్?లో యశ్ దయాళ్?పై పోక్సో కేసు నమోదైంది. దీంతో యశ్ దయాల్ మరోసారి చిక్కుల్లో పడ్డాడు.జైపూర్?లో తొలిసారి తాను యశ్ దయాళ్?ను కలిసినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. క్రికెట్ కెరీర్?లో సలహాలు ఇస్తానంటూ సీతాపురలోని ఓ హోటల్?కు తనను పిలిచి అక్కడ లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొంది. ఆ తర్వాత నుంచి బ్లాక్ మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు



ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు బాధితురాలి ఏజ్ 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్?పై సంగనేర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా, వరుస లైంగిక ఆరోపణల కారణంగా యశ్ దయాల్ క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకం అయ్యింది. ఆరోపణలు నిజమని తేలితే అతడికి కనీసం పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే ఉత్తర్?ప్రదేశ్?లోని గాజియాబాద్?కు చెందిన ఓ యువతి జూన్?లో యశ్ దయాళ్?పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. గత ఐదేళ్లుగా యశ్ తనతో రిలేషన్ షిప్?లో ఉన్నాడని చెప్పింది. కాబోయే కోడలు అంటూ ఇంట్లో పరిచయం చేసి ఆ తర్వాత శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశాడని చెప్పింది. కొంతకాలం తర్వాత యశ్?కు ఇతర అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిందని వెల్లడించింది. ఈ క్రమంలో గాజియాబాద్?లోని ఇందిరాపురం పోలీస్ స్టేషన్లో యశ్ దయాళ్?పై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దయాళ్?పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను ఖండించాడు యశ్ దయాళ్. అనంతరం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్?పై విచారణ జరిపిన జస్టిస్ సిద్ధార్థ వర్మ, జస్టిస్ అనిల్ కుమార్?లతో కూడిన




ధర్మాసనం యశ్ దయాళ్?ను అరెస్టు చేయకుండా స్టే విధించింది. అడ్వకేట్ జనరల్?ను కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.కాగా, కెరీర్?లో నిలదొక్కుకుంటున్న సమయంలో వరుసగా యశ్ దయాళ్?పై వరుసగా లైంగిక ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులు అతడి క్రికెట్ కెరీర్?ను దెబ్బతిసే అవకాశం ఉందని కొందరు క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో 2022లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఎంట్రీ ఇచ్చాడు యశ్ దయాళ్. ఆ సీజన్‌లో 11 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున బరిలోకి దిగిన యశ్ తన బౌలింగ్?తో అదరగొట్టాడు. జట్టులో కీలకమైన బౌలర్?గా మారిపోయాడు. ఈ సీజన్?లో మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ టైటిల్?ను నెగ్గడంలో కీలక పాత్ర వహించాడు. అంతలోనే యశ్ దయాళ్?పై నెలల వ్యవధిలోనే రెండు సార్లు లైంగిక ఆరోపణలు రావడం గమనార్హం.




## నాలుగో టెస్ట్,? రెండో రోజు భారత్? 358 పరుగులకు ఆలౌట్

ఇంగ్లాండ్?తో జరుగుతున్న నాలుగో టెస్ట్,? రెండో రోజు భారత్? 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మాంచెస్టర్? టెస్ట్?లో మొదటి రోజు రిషబ్? పంత్ గాయపడిన కారణంగా, ఈ రోజు ధ్రువ్ జురేల్? వికెట్ కీపర్ బాధ్యతలు చేపట్టాడు. అయితే అవసరమైతే రిషబ్ పంత్ బ్యాటింగ్?కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది.రెండో రోజు ఆట మొదలైన తరువాత జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి రవీంద్ర జడేజా (20 పరుగులు) వెనుదిరిగాడు. ఈ విధంగా భారత్ టీమ్? 5వ వికెట్ కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్? 41 పరుగుల వద్ద (ఆరో వికెట్?) ఔట్ అయ్యాడు. దీని తరువాత మొదటి రోజు రిటైర్డ్? హర్ట్?గా మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ బ్యాటింగ్?కు వచ్చాడు. తరువాత వాషింగ్టన్? సుందర్? (27 పరుగుల) భారీ షాట్ ఆడి క్రిస్ వోక్స్?కు చిక్కాడు. ఈ విధంగా భారత్? టీమ్ ఏడో వికెట్ కోల్పోయింది. తరువాత వచ్చిన అన్షుల్? కాంబోజ్? డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్ అర్ధ శతకం సాధించాడు. అయితే ఆర్చర్? రిషబ్ పంత్?ను (54 పరుగుల వద్ద) క్లీన్ బౌల్డ్ చేశాడు.



బుమ్రా (4 పరుగులు) పదో వికెట్?గా వెనుదిరిగాడు. దీనితో తొలి ఇన్నింగ్స్?లో 358 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 5, ఆర్చర్? 3, వోక్స్, డాసన్ చెరో వికెట్ పడగొట్టారు.ఇంగ్లాండ్ ఇన్నింగ్స్?ను ప్రారంభించిన జాక్ క్రాలీ, డకెట్ దూకుడుగా ఆడారు. బెన్ డకెట్ కేవలం 46 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. మరోవైపు జాక్ క్రాలీ కూడా 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే వీరి భాగస్వామ్యాన్ని జడేజా విడదీశాడు. జడేజా వేసిన 32 ఓవర్ చివరి బంతికి స్లిప్?లో కేఎల్ రాహుల్?కు క్యాచ్ ఇచ్చి జాక్ క్రాలీ (84 పరుగులు) వెనుదిరిగాడు. మంచి దూకుడుతో ఆడిన బెన్ డకెట్? (94




పరుగులు) వద్ద అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని ఆడి వికెట్ కీపర్ జురెల్?కు క్యాచ్ ఇచ్చాడు. అన్షుల్?కు టెస్ట్ కెరీర్?లో ఇదే తొలి వికెట్ కావడం గమనార్హం. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జో రూట్? (11 పరుగులు), ఓలీ పోప్? (20 పరుగులు) చేశారు. ఇంగ్లాండ్? రెండో రోజు ఫస్ట్ ఇన్నింగ్స్?లో రెండు వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంటే ఇంగ్లాండ్ ఇంకా 133 పరుగుల వెనుకంజలో ఉంది.నాలుగో టెస్ట్ మొదటి రోజు ఆడుతున్న సమయంలో బంతి బ్యాట్‌కు తగిలిన తర్వాత కుడి పాదానికి బలంగా తాకడంతో రిషబ్? పంత్?కు గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో రిషబ్? రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న రిషబ్? పంత్?ను గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే ఇవాళ అనూహ్యంగా రిషభ్? పంత్ బ్యాటింగ్?కు దిగడం, అర్ధ సెంచరీ చేయడం గమనార్హం. మరోవైపు జోఫ్రా ఆర్చర్ లైన్–లెంగ్త్ తో విధ్వంసం సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభంలో రాణించినప్పటికీ.. ఆర్చర్ భారత తొలి ఇన్నింగ్స్ లోయర్ ఆర్డర్ లో వికెట్లు తీశాడు. ఆర్చర్ టీమిండియాకు గట్టి షాక్ ఇచ్చాడు. ముఖ్యమైన మూపడు వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలను అవుట్ చేసి..ఇంగ్లీష్ జట్టుకు ఊపిరిపోశాడని చెప్పవచ్చు. కాలు నొప్పితో బాధపడుతున్నప్పటికీ బ్యాటింగ్ కు వచ్చిన రిషబ్ పంత్ వికెట్ కీలకమైంది. శార్దూల్ ఠాకూర్ ఔట్ అయిన తర్వాత పంత్ బ్యాటింగ్ కు వచ్చాడు. 17 పరుగులు చేశాడు. తన 37 పరుగుల ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. పంత్ క్రీజులో తన సమయాన్ని ఉపయోగించుకున్నాడు. కాలు నొప్పి ఉన్నప్పటికీ పంత్.. పోరాట స్ఫూర్తితో దూకుడు బ్యాటింగ్ కొనసాగింది. ఆర్చర్ బంతికి పంత్ సిక్స్ కూడా కొట్టాడు. ఫైనల్ గా ఆర్చర్ వేసిన బౌల్ కు బౌల్డ్ అయ్యాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో, జోఫ్రా ఆర్చర్ భారత ఇన్నింగ్స్‌లో 113వ ఓవర్‌ను బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్‌లోని మూడవ బంతిని.. మంచి లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. అది ఆఫ్ స్టంప్ దగ్గర నుండి స్వింగ్ అయింది. పంత్ దానిని డిఫెండ్ చేయడానికి ప్రయత్నించడంలో విఫలమైంది. బంతి నేరుగా స్టంప్‌ను తాకింది. బంతి చాలా వేగంగా తగిలి స్టంప్ గాలిలోకి ఎగిరి చాలా దూరం వెళ్లి వెనక్కి పడిపోయింది. గాయం ఉన్నప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్, ఈ విధంగా అవుట్ అవడంతో నిరాశకు గురయ్యాడు. మహ్మద్ సిరాజ్ పంత్ ను ఓదార్చాడు. పంత్‌ను అవుట్ చేసిన తర్వాత, జోఫ్రా ఆర్చర్ చాలా ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటున్నట్లు కనిపించాడు. స్టంప్ ను కాలితో తన్నుతూ సంబురాలు చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




## 15 ఫోర్లు, 7 సిక్సర్లతో ఏబీ డివిలియర్స్ ఊచకోత

దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లాండ్ ఛాంపియన్స్‌తో జరిగిన 8వ మ్యాచ్‌లో, డివిలియర్స్ తన తుఫాను బ్యాటింగ్‌తో బౌలర్లను ఆశ్చర్యపరిచాడు. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ తరపున డివిలియర్స్




కేవలం 41 బంతుల్లోనే సెంచరీ చేసి జట్టుకు సులభమైన విజయాన్ని అందించాడు. టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాకు ఇది వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ 51 బంతుల్లో 116 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 7 సిక్సర్లు కూడా ఉన్నాయి. ఈ విధంగా, దక్షిణాఫ్రికా ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా మ్యాచ్‌ను గెలుచుకుంది.మ్యాచ్ గురించి మాట్లాడితే, టాస్ గెలిచిన తర్వాత దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ ఛాంపియన్‌లను నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేయడానికి అనుమతించింది. ఓపెనర్ ఫిల్ మస్టర్డ్ తప్ప, మరే ఇతర ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మస్టర్డ్ 39



పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇంకా, మిడిల్ ఆర్డర్‌లో, కెప్టెన్ ఇయోన్ మోర్గాన్ 20 పరుగులు, సమిత్ పటేల్ 24 పరుగులు చేశాడు.దక్షిణాఫ్రికా ఛాంపియన్ల తరఫున వేన్ పార్నెల్, ఇమ్రాన్ తాహిర్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. డ్వేన్ ఆలివర్, క్రిస్ మోరిస్ చెరో ఒక వికెట్ తీసుకున్నారు. ఈ బౌలర్లు ఇంగ్లాండ్ ఛాంపియన్స్ బ్యాట్స్‌మెన్‌ను ఫ్రీ స్ట్రోక్స్ ఆడనివ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.కేవలం 153 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టుకు ఎబి డివిలియర్స్ ప్రాణాంతకంగా మారాడు. హాషీమ్ ఆమ్లాతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన డివిలియర్స్ ఇంగ్లాండ్ బౌలర్లకు చెమటలు పట్టించాడు. మరో ఎండ్‌లో ఆమ్లా అతనికి మంచి మద్దతు ఇచ్చాడు. దక్షిణాఫ్రికా విజయానికి హాషీమ్ ఆమ్లా 25 బంతుల్లో 29 పరుగులు అందించాడు. ఆమ్లా తన ఇన్నింగ్స్‌లో మొత్తం 4 ఫోర్లు కూడా కొట్టాడు.ఈ విధంగా, దక్షిణాఫ్రికా కేవలం 12.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. బౌలింగ్ గురించి చెప్పాలంటే, ఇంగ్లాండ్ జట్టులో అత్యంత ఖరీదైన బౌలర్ స్టువర్ట్ మేకర్. అతను 3 ఓవర్లలో 37 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీసుకోలేదు. అంతేకాకుండా, అజ్మల్ షాజాద్ 3.2 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు కూడా చాలా ఖరీదైనవారు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# పోలవరం పునరావాసానికి నిధులివ్వరు

## గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు

## రెండేళ్లుగా రూ.184 కోట్లు బకాయి

అమరావతి :

పోలవరం ప్రాజెక్టులో సహాయ పునరావాస పనులకు కష్టాలు తీరడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాక చిన్నచిన్న కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత రెండేళ్లుగా ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తులు చేసుకున్నా నిధులు విడుదల కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా తమకు రావాల్సిన నిధులపై ఆర్థికశాఖకు మొరపెట్టుకుంటూ సుదీర్ఘ లేఖ రాశారు. పనులు చేసేందుకు తీసుకున్న రుణాలతో కష్టాల్లోకి చేరుకుంటున్నామని, వాటిని తీర్చలేక సతమతమవుతున్నామని వారు చెబుతున్నారు. పునరావాస కేంద్రాల పనులకు 2022 ఆగస్టు నుంచిప నిధులు విడుదల కావడం లేదు. మొత్తం రూ.184 కోట్ల వరకు తమకు రావాల్సి ఉందని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. 2015-16 నాటి ధరల ప మేరకే ఇప్పటికీ



పనులు చేస్తున్నామని, నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోయినా కొత్త రేట్లు అమలు కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్నుంచి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో సవరణలు లేకపోవడంతో ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వారు లేఖలో పేర్కొన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత ఇదే పరిస్థితి కొనసాగడం ఆందోళన కలిగిస్తోందని వారు వాపోతున్నారు.

### పెండింగ్లో 80 బిల్లులు

చేసిన పనులకు సంబంధించి ఇప్పటి వరకు 80 వరకు బిల్లులు ఆర్థిక శాఖ వద్దనే పెండింగ్లో ఉన్నాయి. ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఈ పనులు చేశామని వారు అంటున్నారు. ఈ బిల్లులు రిజర్వు బ్యాంకు వద్దనే పెండింగ్లో ఉన్నట్లు వారు చెబుతున్నప్పటికీ, వాటిని పరిష్కరించాల్సింది మాత్రం రాష్ట్ర ఆర్థికశాఖేనని తెలుస్తోంది. గతంలో కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు కేవలం రూ.16.27 కోట్లు చెల్లించి చేతులు దులుపుకొన్న అధికారులు మిగిలిన బిల్లులపై మాత్రం ఇప్పటికీ స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి తమకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ాా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక









# విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ


చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

# పవన్ అభిమానుల అత్యుత్సాహం

## లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు- చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు.



# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళు ందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.



# కరుణ్ నాయర్ ను ఓదార్చిన కేఎల్ రాహుల్

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాట్స్‌మెన్ కరుణ్ నాయర్. కానీ, అతని కెరీర్ ఆ ట్రిపుల్ సెంచరీ తర్వాత అనుకున్న విధంగా సాగలేదు. దాదాపు ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత టెస్ట్ జట్టులోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్‌కు చేదు అనుభవమే మిగిలింది. తాజాగా, జట్టు నుంచి తప్పించిన తర్వాత అతను కన్నీళ్లు పెట్టుకోవడం, అతని చిన్ననాటి స్నేహితుడు కేఎల్ రాహుల్ ఓదార్చడం నెటిజన్లను ఉద్వేగానికి గురి చేస్తోంది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2016లో ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ



సాధించిన తర్వాత కరుణ్ నాయర్ భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన అతను, దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో మళ్లీ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం, దేశవాళీలో నాయర్ నిలకడైన ఆటతీరు కనబరచడం వంటి కారణాలతో, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్‌తో భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అయితే, ఈ రీఎంట్రీ కరుణ్ నాయర్‌కు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టుతో బరిలోకి దిగిన కరుణ్ నాయర్, తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి తీవ్ర నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు మాత్రమే చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులోనూ 31, 26 పరుగులతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి కాస్త ఆశలు రేపినా, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.మూడు టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోవడంతో, నాలుగో టెస్ట్ (మాంచెస్టర్) నుంచి కరుణ్ నాయర్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో యువ బ్యాట్స్‌మెన్ బి. సాయి సుదర్శన్‌కు అవకాశం కల్పించారు. జట్టు నుంచి తప్పించిన తర్వాత కరుణ్ నాయర్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నాడని, అతని చిన్ననాటి స్నేహితుడు, సహచర ఆటగాడు కేఎల్ రాహుల్ అతన్ని ఓదార్చాడని చూపిస్తున్న ఒక ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ ఫొటో క్రికెట్ అభిమానులను కలచివేసింది. ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడికి ఇలాంటి పరిస్థితి రావడంపై చాలా మంది ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు.అయితే, ఈ ఫోటో మాంచెస్టర్ టెస్ట్ సమయంలో తీసింది కాదని, లార్డ్స్ టెస్ట్ సందర్భంగా తీసినదని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఏది ఏమైనా, ఈ ఫొటో కరుణ్ నాయర్ అనుభవిస్తున్న మానసిక సంఘర్షణకు, జట్టులో చోటు కోల్పోవడం వల్ల కలిగిన ఆవేదనకు అద్దం పడుతోంది. ఇప్పటికే మూడు అవకాశాలు వచ్చినా కరుణ్ నాయర్ తనను తాను నిరూపించుకోలేకపోవడంతో, అతని టెస్ట్ కెరీర్ ఇక ముగిసినట్టేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాజీ క్రికెటర్లు సైతం కరుణ్ నాయర్ స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ అవకాశం కూడా సద్వినియోగం చేసుకోలేకపోవడంతో కరుణ్ నాయర్ క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ దశలో కేఎల్ రాహుల్ లాంటి సన్నిహితుడు అతనికి అండగా నిలవడం, ఓదార్చడం క్రికెట్ లోని స్నేహబంధానికి నిదర్శనం.

# పరుగుల వర్షం కురిపిస్తున్న తిలక్ వర్మ

తిలక్ వర్మ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఈ టీమిండియా బ్యాటర్ ఇప్పటి వరకు రెండు సెంచరీలు చేశాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ గడ్డపై ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. ఒకవైపు భారత జట్టు ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడటంలో బిజీగా ఉండగా, మరోవైపు ఇంగ్లాండ్‌లో జరిగిన కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో తిలక్ వర్మ బౌలర్ల పాలిట యముడిలా మారాడు. 2025 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హాంప్‌షైర్ తరపున ఆడుతున్న తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌పై 112 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దాని ఆధారంగా హాంప్‌షైర్ ఈ మ్యాచ్‌లో అద్భుతమైన పునరాగమనం చేసింది. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ దిగ్గజ బౌలర్‌పై సత్తా చాటాడు.కౌంటీ ఛాంపియన్‌షిప్ 2025 డివిజన్-1లో జరిగిన 47వ మ్యాచ్‌లో, హాంప్‌షైర్ బ్యాటర్ తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 256 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 112 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ బౌలింగ్‌లో రెచ్చిపోయాడు.



అతని అద్భుతమైన ఇన్నింగ్స్ ఆధారంగా, హాంప్‌షైర్ మూడవ రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 367 పరుగులు చేసింది.అంతకుముందు, నాటింగ్‌హామ్‌షైర్ తన తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్లకు 578 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హాంప్‌షైర్ ఇంకా నాటింగ్‌హామ్‌షైర్ కంటే 211 పరుగులు వెనుకబడి ఉంది. ఈ మ్యాచ్‌లో, తిలక్ వర్మ బ్యాటింగ్‌కు వచ్చేసరికి, జట్టు స్కోరు 2 వికెట్లకు 111 పరుగులు. ఆ తర్వాత, అతను జాగ్రత్తగా ఆడటం ప్రారంభించి ఒక ఎండ్‌లో నిలిచిపోయాడు. మరోవైపు, హాంప్‌షైర్ 173 పరుగుల వద్ద నాలుగు వికెట్లు కోల్పోయింది. కానీ తిలక్ వర్మ, కెప్టెన్ బెన్ బ్రౌన్ (28 పరుగులు) కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు.తిలక్, బ్రౌన్ ఐదవ వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బ్రౌన్ ఔట్ అయిన తర్వాత, ఫెలిక్స్ ఆర్గాన్ (71 నాటౌట్) తిలక్‌కు మద్దతుగా నిలిచాడు. ఆరో వికెట్‌కు ఇద్దరూ 126 పరుగులు జోడించారు. ఈ సమయంలో తిలక్ వర్మ ఈ సీజన్‌లో తన రెండవ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ సమయంలో అతను నాటింగ్‌హామ్‌షైర్ బౌలర్లు మహ్మద్ అబ్బాస్ , జోష్ టంగ్, బ్రెట్ హట్టన్, ఫర్హాన్ అహ్మద్‌లపై పరుగుల వర్షం కురిపించాడు. అంతకుముందు అతను తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన సంగతి తెలిసిందే.కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన తొలి మ్యాచ్‌లోనే తిలక్ వర్మ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్ హాంప్‌షైర్, ఎసెక్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ ఎసెక్స్‌పై 241 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ డ్రా అయింది. ఆ తర్వాత, వూస్టర్‌తో జరిగిన రెండవ మ్యాచ్‌లో, అతను 56, 47 పరుగుల ఇన్నింగ్స్‌లు ఆడాడు. తిలక్ వర్మ తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడుతున్నాడు.



# అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించడం సబబే

## మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో కొత్త బంతిని సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు కాకుండా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడాన్ని సమర్థించాడు. గిల్ అలా ఎందుకు చేశాడో తాను అర్థం చేసుకోగలనని వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ చేసిన ఈ తప్పిదంతోనే టీమిండియాకు తీరని నష్టం జరిగిందని పలువురు క్రికెట్ విశ్లేషకులు విమర్శలు గుప్పించారు. వాషింగ్టన్ సుందర్‌తో ఒక్క ఓవర్ వేయకపోవడాన్ని కూడా తప్పుబట్టారు. తొలి ఓవర్‌లోనే అన్షుల్ కంబోజ్ ధారళంగా పరుగులిచ్చాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నాననే బెరుకు ఒత్తిడితో అన్షుల్ లైన్ మిస్సవ్వగా.. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మూడు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత మరింత స్వేచ్ఛగా ఆడి బాజ్ బాల్ గేమ్ చూపించాడు.తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శుభ్‌మన్ గిల్‌ను వెనకేసుకొచ్చాడు. 'శుభ్‌మన్ గిల్ కొత్త బంతిని అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే గిల్ ఇలా



ఎందుకు చేశాడో నేను అర్థం చేసుకోగలను. అన్షుల్‌కు మంచి మణికట్టు పొజిషన్ ఉంది. అతను బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు. మరోవైపు సిరాజ్.. పాత బంతితో కూడా రాణించగలడు. దాంతోనే అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించాడు.అరంగేట్ర మ్యాచ్‌లోనే జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బాజ్ బాల్‌కు వ్యతిరేకంగా అన్షుల్ కంబోజ్ మెరుగ్గా బౌలింగ్ చేస్తాడని ఆశించడమే అత్యాశ. అతని మొదటి స్పెల్ నిరాశపర్చింది. కానీ తర్వాత అతను అద్భుతంగా పుంజుకున్నాడు. రేపు(మూడో రోజు ఆట) పరిస్థితులు అనుకూలిస్తే.. అతను మరిన్ని వికెట్లు తీసినా నేను ఆశ్చర్యపోను'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.


ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.



# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం







## హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు













పనాజి,

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు.

అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.





# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత







**తిరుమల,**



తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎపి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్ జాకి, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు కుటు-ంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

# కర్నూలు జిజిహెచ్‌లో విశ్రాంతి భవనం

## రూ.14.15 కోట్లతో నిర్మించనున్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్

**కర్నూలు,**

:కర్నూలు సర్వజనాసుపత్రిలో ప్రతిరోజూ అధిక స్థాయిలో చికిత్సల కోసం ఇన్‌పేషెంట్లుగా చేరే రోగుల సహాయకుల అవసరాల నిమిత్తం రూ.14.15 కోట్ల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో కూడిన విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. ఈ వ్యయం మొత్తాన్ని భరించడానికి సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనానంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ...రోగులకు వసతి కేటాయించడానికి తగు ప్రాధాన్యతలు, లాభాపేక్ష లేకుండా రుసుం నిర్ణయం, వసతి కాలపరిమితి, ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం కాకుండా నివారించడం, రుసుం వసూలు మరియు జమ చేయడం, నిర్వహణ సంస్థ ఎంపికలకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్‌పేషెంట్ల కోసం 1700 పడకలున్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. సగటు-న ప్రతి రోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపిన ప్రతిపాదనను శీఘ్రమే ఆమోదించినందుకు మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మహిళల స్వావలంబన లక్ష్యంగా కృషి

## ఆర్థికంగా వారిని బోపేతం చేసేందుకు చర్యలు

## తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్

**విజయవాడ,**

రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీ-న్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీ-న్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీ-న్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు- మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీ-న్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీ-న్ల మాదిరిగా తృప్తి క్యాంటీ-న్లను ఏర్పాటు- చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75శాతం డ్వాక్రా మహిళలు, 25శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు- చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీ-న్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కష్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీ-న్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు- చేస్తారన్నారు. సారా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాథ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీ-న్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీ-న్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీ-న్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీ-న్లలో రకరకాల ఫుడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయ న్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అందించిన రూ. 10,88,550 లోన్ చెక్ ను డ్వాక్రా మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్జిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

## 6 వేల కోట్లతో ప్రధాని మోడీ దృష్టికి ప్రతిపాదనలు

## ఎంపీ వల్లభనేని బాలసౌరి బాలశౌరి వెల్లడి

**మచిలీపట్నం,**

): బందరు పార్లమెంటు పరిధిలో రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి 6 వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్ హెచ్ పి సి సంస్థ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ- హాల్ ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడారు.. పార్లమెంటు- పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దఅష్టి పెట్టినట్లు- తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కఅషి చేస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో 6వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని, ఈ ప్రాజెక్టును ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు- ఎంపీ బాలసౌరి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు- పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు- పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటు-గా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివఅద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు- ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం తిరుపతి -ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభం అవుతుందని ఎంపీ బాలసౌరి వెల్లడించారు. 18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివఅద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దఅష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ సోదరుడు ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిస్కఅతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- పేర్కొన్నారు. గుడివాడ అభివఅద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. గ్రామ పర్యటనలో పాల్గన్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము వెంట పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొనగా.... వీధి వీధినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని స్వర్గీయ భారతరత్న అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**అంబేద్కర్ కోనసీమ,**

:ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

# భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

## ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలకు భారీ వర్ష సూచన

అమరావతి,

: ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార్ఖండ్ ప్రాంతంపై కేంద్రీకృత మయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

## పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం

**ఇంఫాల్,**

మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు- ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆకౌ సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక ఒకాఅ÷ూ లైట్ మెషిన్ గన్, ఐదు ఒకాఅ÷ూ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (÷ూరలు) రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి. 20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ- -రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠ పట్టివేత

**హైదరాబాద్,**

నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం , బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్ , మాపూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు- పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు-, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ జి కళాశాల అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూ లు వాయిదా




**అక్షర కలం :నల్గొండ**

నాగార్జున ప్రభుత్వ కళాశాల అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూ లు ఈ నెల 28కి బదులుగా 29న జరుగుతాయని ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్ తెలిపారు. ఈ నెల 28న సోమవారం రోజున కళాశాలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సి ఎస్ ఐ ఆర్ నెట్ పరీక్ష ఉన్నందున ఇంటర్వ్యూ లు వాయిదా వేస్తున్నామని అన్నారు. మంగళవారం 29న యధావిధిగా ఉదయం పదిన్నర గంటలకు ఇంటర్వ్యూ లు ప్రారంభమవుతాయని తెలిపారు. అన్ని సబ్జెక్ట్ ల అభ్యర్థులు ఈ మార్పును గమనించి ఈ నెల 29న కళాశాలకు రావాలని తెలిరు.

## గుత్తాను కలిసిన పిఆర్‌టియు నేతలు





**అక్షర కలం :నల్గొండ**

నల్గొండ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని పి ఆర్ టి యు యూనియన్ నేతలు నేడు మర్యాదపూర్వకంగా కలిశారు . నూతనంగా అధ్యకునిగా ఎన్నికైన కాలం నారాయణ రెడ్డి గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైనా ప్రెసిడెంట్ , తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని , బావిభారత పౌరులుగా విద్యార్థులను తయారు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి సూచించారు.

## డిఎ శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

**ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**

**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**న్యూఢిల్లీ,**

'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు. ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌ను బలోపేతం చేయాలి**

**న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి**

**కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**

**కాంగ్రెస్ కార్యకర్తలకు లీగల్ సెల్ న్యాయ సహాయం అందించాలి**

**నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**





**అక్షర కలం : ప్రతినిధి నల్లగొండ:**

న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు తర్వాత కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టులలో పార్టీ పరంగా పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు. పార్టీ కార్యకర్తలు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి న్యాయ సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లీగల్ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ను జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

## వైకాపా హయాంలో భయంతో బతికారు మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,**

రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళు న్నారన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు- పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు- వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్,



తదితరులు పాల్గొన్నారు.






అక్షరకలం

APTELRNI No. 2009/27246

# యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

యూరియా పంపిణీ కేంద్రాలైన తల్లాడ సొసైటీ, గంగిదేవిపాడు సొసైటీని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు.రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అవసరమైన యూరియా అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా, ఎరువుల యొక్క వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# అనారోగ్యంతో. బాధపడుతున్నా. షేక్ షేన్ను కుటుంబానికి అండగా నిలిచిన "చల్లా కృష్ణ"



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగర పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ సాదిక్ తండ్రి షేక్ షేన్ను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు "చల్లా కృష్ణ " వారి కుటుంబాన్ని పరామర్శించి . హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని, అందించారు. ఈ కార్యక్రమంలో లిచల్లా కృష్ణ అన్న టీమ్ మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరులు కారణజన్ములు




అక్షర కలం: నల్లగొండ

కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించేందుకు నాగర్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నల్గొండకు చెందిన ఎన్సీసీ క్యాడెట్లు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గారు మాట్లాడుతూ:"కార్గిల్ యుద్ధంలో భారత జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, త్యాగం ఈ తరం విద్యార్థులకు ప్రేరణగా నిలవాలి. స్వార్థ రహితంగా దేశాన్ని రక్షించిన వీర సైనికుల కృషిని గర్వంగా స్మరించుకోవాలి. %చీజజ% క్యాడెట్లు నిర్వహించిన ఈ ర్యాలీ యువతలో దేశభక్తిని బలపరచడంలో కీలకంగా నిలుస్తుంది" అన్నారు. ఈ రోజు మనం ఆనందంగా విద్యా బుద్ధులు నేర్చుకుంటూ ఉండగలగటం వెనుక ఆ వీర జవాన్ల త్యాగం ఉంది. దేశాన్ని ప్రేమించాలి, సైనికుల కృషిని గుర్తుంచుకోవాలి. యువతకు ఉత్తమ పౌరులుగా మారే మార్గాన్ని %చీజజ% ఏర్పరుస్తోంది" అని తెలిపారు. అదేవిధంగా %చీజజ% అధికారి %ఎష్ట్ర%. సుధాకర్ మాట్లాడుతూ: "దేశాన్ని రక్షించే యోధుల గౌరవార్థం ప్రతీ భారతీయుడు అతడిగా భావించి జీవించాలి. %చీజజ% క్యాడెట్లలో ఈ భావజాలాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం. కార్గిల్ విజయం మనం ఒక్కొక్కరంగా గుర్తుంచుకోవాల్సిన పోరాట గాథ" అని కార్గిల్ యుద్ధం భారతదేశ సైనిక చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయం. 1999లో పాకిస్తాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా మన జవాన్లు ప్రాణాలకు తెగించి విజయాన్ని సాధించారు. ఈ యుద్ధంలో 500కి పైగా సైనికులు అమరులయ్యారు. వారి త్యాగం పట్ల మనం కృతజ్ఞతతో ఉండాలి. %చీజజ% క్యాడెట్లు కూడా దేశసేవ పట్ల అంకిత భావం కలిగి ఉండాలి" అని అన్నారు. పేర్కొన్నారు. క్యాడెట్లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలి

## వందశాతం పన్నుల వసూలుకు కార్యాచరణ

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## ఖమ్మం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పన్నులు చెల్లించే ప్రజలకు మెరుగైన వసతుల కల్పన బాధ్యత నగరపాలక సంస్థ పై ఉందన్నారు. రహదారులు, పారిశుద్ధ్యం, వసతుల కల్పన పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లు, డివైడర్లు, కూడళ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. డివైడర్ల వెంబడి, రోడ్డు కిరువైపుల పిచ్చి మొక్కలు శుభ్రపరచాలన్నారు. మీడియన్స్ లో అతిగా పెరిగిన మొక్కలు కట్ చేయడం జరగాలన్నారు. సైన్ బోర్డ్, సూచికలు ఒరగడం, పడిపోవడం జరిగితే సరిదిద్దాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ ల నిర్వహణ పటిష్టంగా చేయాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేసి, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రజల్లో ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. అందుబాటులో ఉన్న మెషినరీ, వాహనాలు రన్నింగ్ కండీషన్ లో ఉండాలని, సమర్థవంతంగా అంతటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్లాంటేషన్ చక్కగా చేపట్టాలన్నారు. అన్ని రోడ్లు, డివైడర్లలో వంద శాతం ప్లాంటేషన్ చేయాలన్నారు. ఈ సంవత్సరం పన్నుల డిమాండ్. 31 కోట్లు, బకాయిలు 14 కోట్లు, మొత్తం 57 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరి వరకు కాకుండా డిసెంబర్ లోగానే పన్నుల వంద శాతం వసూలుకు కార్యాచరణ చేసి, బిల్ కలెక్టర్ లకు రోజువారీ లక్ష్యం పెట్టి, ఆ దిశగా వసూలుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నగరంలో 4 మేజర్ రోడ్ల విస్తరణ పనులు పురోగతి లో ఉన్నట్లు, డిమాలిష్ పూర్తయి, డ్రయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. పనుల్లో స్థలాలు కోల్పోతున్న అర్హులైన అందరికి పరిహారం అందజేయాలన్నారు. నిరుపేదలు స్థలాలు కోల్పోతే, డబల్ బెడ్ రూమ్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాణిజ్య సముదాయాల దగ్గర ఫుట్ పాత్ ఉండాలన్నారు. నగరంలో 40265 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు, దరఖాస్తు రుసుము చెల్లించిన దరఖాస్తుదారుల క్షేత్ర పరిశీలన పూర్తిచేయాలన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగంచే చేపడుతున్న అమృత్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 100 కోట్లతో 68 వివిధ అభివృద్ధి పనులు మంజూరు కాగా, 24 పనులు పూర్తి అయినట్లు, 19 పనులు పురోగతి లో ఉండగా, 24 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. ఖిలా రోప్ వె కి భూసేకరణ పూర్తయినట్లు అన్నారు. కబేలా కు రెవెన్యూ శాఖ సహకారంతో స్థల సేకరణ చేయాలన్నారు. నగరంలో 105.65 కోట్లతో 388 సివిల్ పనులు మంజూరు కాగా, 190 పనులు పూర్తి అయినట్లు, 112 పనులు పురోగతి లో ఉండగా, 30 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదన్నారు. అగ్రిమెంట్ పూర్తయిన పనులు వెంటనే మొదలెట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒకే కాంట్రాక్టర్ కొన్ని పనులు చేస్తున్నప్పుడు, అన్ని పనులు సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. పనుల వెనుకబాటు, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్ అన్నారు. నెల రోజుల్లో నగరంలో స్పష్టమైన మార్పు రావాలని, నగరం పరిశుభ్రంగా, పచ్చగా ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరం ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తో పనిచేయాలన్నారు. ఈ సమీక్ష లో సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, డిసిపి రాజ్ కుమార్, ఏసిపి వసుంధర, డిఇ లు, ఏఇ లు, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, జవాన్ లు, అధికారులు పాల్గొన్నారు.

# మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

## సీపీఎం, జాతీయ నేత తమ్మినేని వీరభద్రం ..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి..

ఖమ్మం: మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10





సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతు న్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతు ఒడతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు . ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ , పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

– మంత్రులు భట్టి, తుమ్మల, వాకిటి శ్రీహరితో కలిసి ఐడీవోసీలో సమీక్షా సమావేశానికి హాజరు.

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పాల్వంచలోని ఐడీవోసీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమీక్షకు మంత్రి పొంగులేటితో పాటు ముఖ్యఅతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా ఇన్ చార్జి మంత్రి వాకిటి శ్రీహరి హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

# ఏఎస్సై గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాలలో భాధ్యతలు నిర్వహించి... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) పదోన్నతి పొందిన సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్. హర్జా, సిహెచ్ చంద్రశేఖర్, బి. కిషన్ యండీ.ఖాజామొహినుద్దీన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955